## వాసవి కన్యకా పరమేశ్వరికి ఆర్యవైశ్యుల పూజలు



పూజలు చేస్తున్న ఆర్యవైశ్యులు

**నారాయణఖేడ్, జనవరి 20, ప్రభాతవార్త:**
ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం నారాయణఖేడ్ సాయిబాబా ఆలయం ఆవరణలో పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆవోపా అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పురోహితులు మోహన్ జోషి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు, అభిషేకం, లలితా సహస్ర పారాయణం. ఒడిబియ్యం సమర్పణ కార్యక్రమాలను మహిళలు అత్యంతవైభవంగా నిర్వహించారు. భక్తులకు మహాప్రసాద వితరణచేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆవోపాతోపాటు అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతికి సర్వం సిద్ధం

**నారాయణఖేడ్, జనవరి 20, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలోగల శ్రీభక్త మార్కండేయ ఆలయంలో మార్కండేయ జయంతికి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. బుధవారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు, ఆలయ ప్రాంగణంలో ధ్వజారోహణ, డోలారోహణ, పద్మశాలిక్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం ఇటీవల నూతనంగా గెలిచిన పద్మశాలి సర్పంచ్లకు శ్రీభక్తమార్కండేయ పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయనున్నారు. ఈసందర్భంగా గోస్కే ఈశ్వరమ్మ లక్ష్మన్న, సోమ బుజ్జమ్మ సాయిలు దంపతులు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## సామూహిక వాసవీమాత పారాయణం

**పెద్దశంకరంపేట, జనవరి 20, ప్రభాతవార్త:**
మంగళవారం స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహిక వాసవీమాత పారాయణం పఠించారు. వాసవీమాత చిత్రపటం ఏర్పాటుచేసి వేదబ్రాహ్మణులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పీఠం ఎదుట పారాయణం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, కన్నయ్యగారి సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## కడపల్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

**సిర్గాపూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కడపల్‌లో మంగళవారం పద్మశాలి నేత ఆంజనేయులు ఆధ్వర్యంలో భక్తమార్కండేయ పద్మశాలిసంఘం క్యాలెండర్‌ను గ్రామ సర్పంచి మల్లగారి విమలారెడ్డి ఆవిష్కరించారు. పద్మశాలీలు అన్నిరంగాల్లో అభివృద్ధిచెందాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు, ఉపసర్పంచి, నాయకులు రాఘవరెడ్డి, రమేష్, భూంరెడ్డి, విఠల్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సమీక్షించిన ఎంపిడిఓ



అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తున్న ఎంపిడిఓ

**సిర్గాపూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఎంపిడిఓ సమీక్షించారు. ఆయా పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహామీ సిబ్బందికి ఎంపిడిఓ పలుసూచనలు చేశారు. రానున్న వేసవికాలంలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తుచర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఎంజి ఎన్ఆర్ఈజిఎస్, టాక్స్ వసూళ్లు, స్కూల్ టాయిలెట్స్, విఓ బిల్డింగ్స్, ట్రేడ్ లైసెన్స్‌లపై సమీక్షించి తీసుకోవాల్సి జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జైపాల్, గృహనిర్మాణశాఖ ఏఈ ఇందునాయుడు, ఎంపిఓ బ్రహ్మయ్య, ఎపిఓ నర్సిములు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో సిఎం కప్ క్రీడలు నిర్వహించాలి

**-ఎంపిడివో పి.వేణుగోపాల్‌రెడ్డి**

**జగదేవ్‌పూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో సిఎం కప్ క్రీడలను గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించాలని జగదేవ్‌పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ సిఎం కప్ క్రీడలను గ్రామస్థాయిలో చైర్మన్‌గా సర్పంచి, కో-చైర్మన్‌గా పంచాయతీ కార్యదర్శి, కన్వీనర్‌గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సభ్యులుగా పిఇటి, జిపిఓ, ఒక సీనియర్‌ప్లేయర్‌తో కమిటీ ఏర్పాటుచేసి క్రీడలు నిర్వహించాలని, క్రీడాకారుల నుండి ఆన్‌లైన్‌లో లేదా క్యూఆర్ కోడ్ ద్వారా కానీ జట్ల రిజిస్ట్రేషన్ తీసుకోవాలని అన్నారు. ఈ క్రీడలను ఈనెల 21,22 తేదీలలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, వివిధ రకాల క్రీడలు నిర్వహించి గ్రామస్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లను మండలస్థాయికి పంపాలన్నారు. ఏవైనా గ్రామాల్లో పూర్తిస్థాయిజట్లు రాకపోతే గ్రామస్థాయిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకు మండలస్థాయికి పంపాలన్నారు. మండలస్థాయిలో ఈనెల 29,30 తేదీలలో సిఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**-అనంతుల ప్రశాంత్**



విజేతలకు నగదు బహుమతి అందించిన దృశ్యం

**కొండపాక, జనవరి 20, ప్రభాతవార్త:**
పోటీల్లో గెలుపు ఓటములు సహజమని ఈరోజు ఓటమి రేపటి గెలుపుకు నాంది కావాలని అనంతుల ప్రశాంత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అనంతుల ప్రశాంత్ అన్నారు. కొండపాకలో గత 15రోజుల నుండి మాజీ ఎంపిపి అనంతుల శారద స్మారకర్థం నిర్వహించిన మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమస్థానంలో గెలుపొందిన దుద్దెడ జట్టుకు నగదు ప్రోత్సాహక బహుమతిగా రూ.50వేలను, రెండవబహుమతిగా కొండపాక జట్టుకు రూ.25వేలు మంగళవారం ఆయన అందించారు. ఈటోర్నమెంట్‌లో మండలంలోని వివిధగ్రామాల నుండి 20జట్లు పాల్గొన్నాయి.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**సదాశివపేట, జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రజాప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులపంపిణీ రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, టిజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి, సిడిసిచైర్మన్ రాంరెడ్డిల సహకారాలతో కంబాలపల్లి గ్రామానికి 4గురు లబ్దిదారులకు చెక్కులపంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట మండలాధ్యక్షులు సిద్దన్న, గ్రామాధ్యక్షులు బెలూరు బీంసేన్‌రెడ్డి, సర్పంచి, ఉపసర్పంచి, వార్డుమెంబర్స్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా..

**-అవినీతిపై విచారణ జరిపించాలంటూ డిమాండ్..**



మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించిన బిజెపి నాయకులు కార్యకర్తలు

**రామాయంపేట, జనవరి 20, ప్రభాతవార్త:**
రామాయంపేట మున్సిపాలిటీలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు డిమాండ్‌చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద బిజెపి పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ గేటు ముందు బైఠాయించిన బిజెపి నాయకులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. సంవత్సరకాలంలో 15వ ఫైనాన్స్ నుంచి విడుదలైన నిధులలో సుమారు 90లక్షల రూపాయల మేర అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కమిషనర్ దేవేందర్‌తోపాటు అవినీతితో సంబంధం ఉన్న తదితర అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ర్యాలీగా వెళ్లిన బిజెపి నాయకులు తహసీల్దార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. రెండురోజుల్లో మున్సిపల్‌కమిషనర్‌పై చర్య తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామనిహెచ్చరించారు. కార్యక్రమంలో రామాయంపేట పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, ఓబిసి మోర్చా రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ చింతల శేఖర్, పట్టణ ప్రధానకార్యదర్శులు మన్నె ప్రవీణ్, రాజు, అక్కల అనిల్, పట్టణ ఉపాధ్యక్షులు నాగరాజు, భరత్, వెంకట్, స్వామి, యువ మోర్చా నాయకులు కన్నయ్య, మహిళామోర్చా సభ్యులు లావణ్య, మాజీ అధ్యక్షులు దయానంద్, బానుచందర్, సీనియర్ నాయకులు దామోదర్, ముత్తయ్య, ముఖ్య నాయకులు నవాత్ రాజు, కటికే కార్తీక్, బాసం అనిల్, గిరి, సందీప్‌లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

**-ఆహ్వానించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్‌గౌడ్**



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**రామాయంపేట, జనవరి 20, ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డ్‌సభ్యులు నారాయణదాసు, సంపత్‌రెడ్డిలతోపాటు నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్‌నాయక్, వారి అనుచరులతోకలిసి సుమారు 50మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, కాట శ్రీనివాస్‌గౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ నాయకులకు శాలువాలు, కొబ్బరికాయల పిచ్చి

**-ఓట్ల కోసమే సిసి రోడ్లకు శంకుస్థాపన**
**-బిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె రూప వెంకటేష్**



రోడ్డుపై గుంతలవద్ద కొబ్బరికాయలుపెట్టి నిరసనతెలుపుతున్న దృశ్యం

**గజ్వేల్, జనవరి 20, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ల కోసమే గత మూడు రోజుల నుండి సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ 5వ వార్డు నాయకులు మన్నె రూపవెంకటేష్ విమర్శించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీలేదని అన్నారు. ఎలాంటి ప్రొసిడింగ్ ఆర్డర్ లేకుండా ప్రభుత్వ అధికారులు లేకుండా సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడం ఏమిటని విమర్శించారు. ప్రజ్ఞాపూర్ రోడ్డులోని గుంతలు మూయకుండా గల్లీలో సిసి రోడ్లకు కొబ్బరికాయలు కొడుతున్నారని అన్నారు. వారివెంట వార్డు అధ్యక్షుడు ఎక్కల్‌దేవ్ కనకరాజు, గుండ్ర నర్సింలు, గుండ్ర రామచంద్రం, మెతుకు సాయిబాబా, వంగరి నాగరాజు, సాయి మహేష్, క్యాసారం కృష్ణ, నాగపురి దుర్గేశ్, సుమన్ పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులకు అహ్వానం

**కొండపాక, జనవరి 20, ప్రభాతవార్త:**
మండలంలోని మహిళా రైతులకు ప్రభుత్వం 50శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణ తెలిపారు. ఎస్ఎంఎఎం 2025-26 పథకం ద్వారా మహిళా రైతులకు మాత్రమే అందించబడుతాయని తెలిపారు. ఈ పనిముట్లు పొందడానికి మహిళ పేరుమీదనే భూమి ఉండాలని, ట్రాక్టర్ అర్‌సి మహిళారైతు పేరుమీద కాని లేదా అమె భర్త పేరుమీద కాని ఉండాలన్నారు. బ్యాటరీ స్ప్రేయర్స్ 128, పవర్ స్ప్రేయర్స్ 22, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1, పవర్ వీడర్ 2, కల్టివేటర్స్ 10, బండ్‌ఫార్మర్ 1, బ్రష్ కట్టర్ 1, పవర్ టిల్లర్ 1, మొక్కజొన్న షెల్లర్ 1, స్ట్రా బెల్లర్ 1, రోటోవేటర్ 4 పనిముట్లు అందుబాటులో ఉన్నాయని అయన తెలిపారు. వీటిని పొందడానికి రైతులు దరఖాస్తు పత్రం, భూమి పాస్‌బుక్, అధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సితో కలిపి పత్రాలన్నింటిని మండల వ్యవసాయ అధికారికి అందించాలని సూచించారు.

## టిజిఐఐసి చైర్మన్‌కి నిర్మలాజగ్గారెడ్డికి మార్కండేయ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం



ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**సదాశివపేట, జనవరి 20, ప్రభాతవార్త:**
టిజిఐఐసిచైర్మన్ నిర్మలాజగ్గారెడ్డికి మార్కండేయజయంతి ఉత్సవాలకు ఆహ్వానపత్రికను ఆలయకమిటీ సభ్యులు అందజేశారు. ఈసందర్భంగా శ్రీఈశ్వర మార్కండేయ ఆలయకమిటీ చైర్మన్ గుజ్జారి వెంకన్న(లడ్డు) మాట్లాడుతూ బుధవారం జరగబోయే మార్కండేయ జయంతి ఉత్సవాలకు నిర్మలాజగ్గారెడ్డికి ఆహ్వానపత్రిక ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, సంగారెడ్డి నియోజక ఇంఛార్జి చేర్యాల ఆంజనేయులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరుమాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, నాగరాజుగౌడ్, రాయిపాడ్ రమేష్, ఆత్మకమిటీ డైరెక్టర్ రాములుగౌడ్, తుకారాం, బిట్ల ప్రేమ్‌కుమార్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను నొక్కాలనుకోవడం అవివేకం

**-వేధింపులో భాగమే హరీష్‌రావుకు నోటీసులు ఇవ్వడం**
**-నాయకులు దేవి రవీందర్, ర్యాగల దుర్గయ్య**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**కొండపాక, జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతులను నొక్కాలనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి అవివేకమని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య అన్నారు. మంగళవారం వెలికట్ట చౌరస్తా వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును ఇరికించేప్రయత్నంలో భాగంగానే నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడం వేధింపులో భాగమే అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి డైవర్ట్ పాలిటిక్స్ ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకవైపు కెసిఆర్‌ను, కెటిఆర్‌ను మరోవైపు హరీష్‌రావును టార్గెట్ చేస్తూ, లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా సృష్టిస్తూ, కాలం వెళ్లదీస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీసర్పంచి బచ్చలి మహిపాల్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ చిరంజీవి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు చద్రశేఖర్, ఉప సర్పంచి శేరుపల్లి లింగం, సిలివేరి ప్రవీణ్, రుద్రారం వెంకటేశం, కొడెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

**-నర్సాపూర్ విద్యుత్‌శాఖ ఎడిఈ రమణారెడ్డి**

**నర్సాపూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రజాబాట కార్యక్రమంలోభాగంగా నర్సాపూర్‌మండలంలోని ఆవంచగ్రామంలో నెలకొన్న విద్యుత్ వైర్ల సమస్యను ఇతర విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని నర్సాపూర్‌విద్యుత్‌శాఖ ఎడిఈ రమణారెడ్డి అన్నారు. మంగళవారం ఆవంచ గ్రామంలో సర్పంచి రాజీపేట స్రవంతికరుణాకర్ ఆధ్వర్యంలో ఎడిఈ రమణారెడ్డితోపాటు విద్యుత్ సిబ్బంది గ్రామంలో పర్యటించి విద్యుత్ సమస్యలను పరిశీలించారు. గ్రామంలో చెడిపోయిన కండక్టర్ వైర్లను తొలగించి కొత్తవైర్లను ఏర్పాటుచేస్తామని ఎడిఈ రమణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎడిఈ రమణారెడ్డి, ఎఈ రామ్‌మూర్తి, లైన్‌ఇన్స్‌పెక్టర్ శివరాం, ఉస్మాన్, భాస్కర్, వేణుగోపాల్‌స్వామి, ఆంజనేయులు, లైన్‌మెన్ భాస్కర్ పంచాయతీ సెక్రెటరీ మల్లేష్, వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జంక్షన్ల సుందరీకరణ కోసం ఎమ్మెల్యే శంకుస్థాపన



శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 20, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రధాన జంక్షన్‌లలో బసవేశ్వర్‌చౌక్, గాంధీచౌక్, సేవాలాల్ చౌక్, రాజీవ్‌గాంధీచౌక్, జంక్షన్ల సుందరీకరణకోసం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపనచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేల్ మున్సిపల్ పట్టణాన్ని అభివృద్ధిచేసి నంబర్‌వన్ మున్సిపల్ పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పట్టణ సుందరీకరణ ద్వారా 1కోటి30లక్షల రూపాయలు పట్టణంలోని ప్రధాన చౌరస్తాల దగ్గర జంక్షన్లో సుందరీకరణ కోసం మంజూరు కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, పండరిరెడ్డి, ముంతాజ్, రామకృష్ణ, మాజీ ఎంపిటిసిలు, సద్దాం, మజీద్, హనుమాన్లు, మాజీ కౌన్సిలర్లు, బి.రాజు, ఆనంద్, పండరినాయక్, తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

**చీరెల పంపిణీలో ఎమ్మెల్యే..**
ఖేడ్ పట్టణంలోని మార్వాడిగల్లీ, నెహ్రూనగర్, మాన్సూన్‌పూర్‌లో మంగళవారం మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి ధ్యేయంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద తెలంగాణ మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చీరెలు రాజన్న సిరిసిల్ల కరీంనగర్ హనుమకొండ జిల్లాలోని చేనేత కార్మిక సంఘాల ఇందిరామహిళాశక్తి చొరవ కింద తయారు చేస్తున్నారని, స్థానిక చేనేత పరిశ్రమకు ఉపాధి కల్పిస్తున్నాయని, 18ఏళ్లు నిండిన ప్రతి మహిళ (రేషన్‌కార్డుతో సంబంధంలేకుండా) ఆధార్ కార్డుతో పంపిణీచేస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, పండరిరెడ్డి, రామకృష్ణ మాజీఎంపిటిసిలు, మజీద్, మాజీకౌన్సిలర్, సాయిలు, బి.రాజు, శాతం దత్తు, షారుఖన్, కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు మహిళాసంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినూత్న ఆవిష్కరణలతో ఆకట్టుకున్న ప్రాజెక్టులు

**-దక్షిణభారత వైజ్ఞానిక ప్రదర్శనకు 2వరోజు స్పందన**



ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యార్థులు, అధికారులు

**రామచంద్రాపురం, జనవరి 20, ప్రభాతవార్త:**
కొల్లూరు క్యాంపస్‌లో గాడియం ఇంటర్నేషన్ స్కూల్‌లో కొనసాగుతున్న దక్షిణభారత వైజ్ఞానిక ప్రదర్శనకు (సైన్స్‌ఫెయిర్)కు రెండవరోజు విశేష స్పందన దక్కింది. రెండవరోజు వివిధ కార్యక్రమాలు, సింపోజియం చర్చావేదికలు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్‌ఫెయిర్‌లో ఏర్పాటుచేసిన స్టాళ్లు వినూత్న ఆలోచనలతో, శాస్త్రీయదృష్టికోణంతో రూపొందించబడ్డాయని గాడియం ఇంటర్నేషన్ స్కూల్‌కు చెందిన నికితా నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన 18వేలకు పైగా విద్యార్థులు పాల్గొని స్టాళ్లను ప్రదర్శించారు. కోడివ్యర్థాలను ఉపయోగించి చేపలకు ఆహారంగా మార్చే వ్యవసాయ విధానాన్ని, చేపల వ్యర్థాలను నైట్రిఫికేషన్ ప్రక్రియ ద్వారా మొక్కలకు ఆహారంగామార్చే విధానాన్ని ఈఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన దీక్షిత వివరించారు. అగ్రి రోబోట్, ఇంటిగ్రేటెడ్ సస్టెయినబుల్ అగ్రికల్చర్, లూనార్ ఫార్మింగ్, ఎక్స్‌ప్లోరర్ రోవరి లాంటి ప్రాజెక్టులు విద్యార్థులను ఆటక్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్ సందర్భంగా ప్రాంగణం అంతా విద్యార్థులతో కిటకిటలాడింది.

## పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించాలి

**-ఎంఈఓ విఠల్**

**చిలిపిచెడ్, జనవరి 20, ప్రభాతవార్త:**
పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించాలి అని మండలవిద్యాధికారి విట్టల్ అన్నారు. మంగళవారం చిలిపిచెడ్ మండలపరిధిలోని చిట్కుల్ కస్తూర్బాగాంధీ పాఠశాలను మండలవిద్యాధికారి పి.విఠల్, చందూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.రమేష్‌తో కలిసి కెజిబివి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పదవ తరగతి విద్యార్థుల, ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలపై పాఠశాల విద్యాప్రణాళికపై దాని అమలుపై చర్చ నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. పదవ తరగతిలో విద్యార్థులందరూ 100శాతం ఫలితాలు సాధించడం, గరిష్ట మార్కులు పొందడం, అన్ని విషయాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండలవిద్యాధికారి విఠల్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపక్షాన ప్రశ్నించే గొంతుక హరీష్‌రావుదే

**-బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్‌రెడ్డి**

**జగదేవ్‌పూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతుకగా గుర్తింపు సాధించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుపై అక్రమకేసులుపెట్టి రాజకీయంగా అణిచివేయాలని రేవంత్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని జగదేవ్‌పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎంపిటిసి కొత్త కవితాశ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చినహామీలను అమలుచేయాలని ప్రశ్నించడం, బొగ్గు స్కాం వంటి అక్రమాలను బయటపెట్టడం నేరమా అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీంకోర్టు, హైకోర్టు కొట్టివేసినా కూడా హరీష్‌రావుపై అక్రమకేసులు పెట్టడం అప్రజాస్వామికమని అన్నారు.

## మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ధ్యేయం

**-జిల్లాలో మహిళా పెట్రోల్‌బంక్ కోసం స్థలసేకరణ**
**-కార్మిక, గనులశాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**నర్సాపూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని మంగళవారం నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో కార్యక్రమాన్ని ఏర్పాటుచేయగా ఈకార్యక్రమానికి జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీతారెడ్డి, కలెక్టర్ రాహుల్‌రాజ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగాచేసేందుకు ప్రభుత్వం వివిధ అభివృద్ధిపథకాలను అమలుచేస్తూ ఆర్థికభద్రత కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్‌మున్సిపాలిటీపరిధిలోగల 157సంఘాలకుగాను రూ.66,93,541 వడ్డీలేని రుణాలను ప్రభుత్వం అందిస్తుదన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా రూ.3,09,46,721 వడ్డీలేని రుణాలను పంపిణీచేయడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా పెట్రోల్‌బంక్ కోసం స్థలసేకరణ జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా రూ.23వేలకోట్ల రుణాలు ప్రభుత్వ నుండి మంజూరు చేశామన్నారు. అనంతరం శాసనసభ్యులు సునీతారెడ్డి మాట్లాడుతూ.. స్వయంసహాయక మహిళాభవనం కోసం, వివిధ కమ్యూనిటీ హాల్స్ కోసం, మైనార్టీ శ్మశానవాటిక, ఆడిటోరియం ఇండోర్‌స్టేడియం నిర్మాణాల కోసం రెండుకోట్లడెబ్బైలక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం స్థలం అప్పగిస్తే నిర్మాణాలు చేయొచ్చని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, ఆర్డీఓ మహిపాల్‌రెడ్డి, గ్రంథాలయాల చైర్మన్ సుహాసినీరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి, మెప్మా పీడీ హనుమంత్‌రెడ్డి, పట్టణ స్వయంసహాయక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో నియోజకవర్గానికి రూ.వెయ్యి కోట్ల ప్రభుత్వ నిధులు

**-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**



పార్టీ కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**గజ్వేల్, జనవరి 20, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే గజ్వేల్ నియోజకవర్గానికి రూ.వెయ్యికోట్లకుపైగా నిధులు మంజూరైనట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్‌పట్టణంతోపాటు ధర్మారెడ్డిపల్లిగ్రామంలో వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. గజ్వేల్ ప్రజలు కెసిఆర్‌ను నమ్మి ఓట్లు వేసినప్పటికీ అందుబాటులో ఉండకపోగా ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయినట్లు విమర్శించారు. అనంతరం ప్రజ్ఞాపూర్‌లో కాంగ్రెస్‌పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆంక్షరెడ్డి, వంటేరు నరేందర్‌రెడ్డి, సర్దార్‌ఖాన్, పెద్దిరెడ్డి అశోక్‌రెడ్డి, మొనగారి రాజు, నక్క రాములుగౌడ్, సుఖేందర్‌రెడ్డి, ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, రాజశేఖరరెడ్డి, కప్పు భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 'గ్రీవెన్స్ డే'


విద్యుత్ వినియోగాదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని టీజీఎస్పీడీసీఎల్ హైదారాబాద్ సీజీఎ నంబరు ఆఫ్ ఫైనాన్స్ రామానుజనాయక్, ఎన్కేకే ఇండిపెండెంట్ నంబరు వెంకట్,విద్యుత్‌శాఖ జిల్లా ఎస్ఈ చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్‌భవన్‌లో మంగళవారం సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ స్టేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకోవడానికి గ్రీవెన్స్ డే నిర్వహించి వినియోగదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వేదిక ద్వారా సమస్యల పరిష్కారం దొరుకుతుందన్నారు. వేదికలో బిల్లింగ్, మిడిల్ పోల్, లూజ్‌వైర్, పోల్ షిఫ్టింగ్, వైర్ సెట్టింగ్ సమస్యలు వచ్చాయన్నారు. వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రైతులు, వ్యాపారులు, గృహ వినియోగదారులు తమ సమస్యలను వేదిక లోనూ, వినతిపత్రాల ద్వారా అందజేశారని తెలిపారు. ఇలాంటి వేదికల ద్వారా సమస్యల పరిష్కారానికి మార్గం దొరుకుతుందని చెప్పారు. ఇలాంటి వేదికలను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ డీఈ రామచంద్రయ్య, అధికారులు శ్రీనాథ్, ముత్తయ్య, గంగాధర్, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


పట్టుపురుగుల తోటను పరిశీలిస్తున్న అధికారులు

## పట్టు రైతులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలి

**చిన్నకోడూరు,జనవరి 20, ప్రభాతవార్త :** పట్టుసాగు చేస్తున్న రైతులకు బ్యాంకు రుణాలు అందజేయాలని పట్టు పరిశ్రమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఇంద్రసేనారెడ్డి అన్నారు. సిద్దిపేటతోపాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన యూనియన్ బ్యాంకు అధికారులు, రైతులకు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ఇతర పంటలతో పోలిస్తే పట్టుసాగు చాలా లాభదాయకమన్నారు. నెలలోనే పంట కాలం ముగుస్తుందని, ఏడాదికి 8 నుంచి 10 పంటలు తీయవచ్చునని వివరించారు. రైతులకు మొదటగా షెడ్ నిర్మాణం,పంట సాగు, పని ముట్లు ఇతర పరికరాల కోసం పెట్టుబడి భారమవుతున్నందున బ్యాంక్ అధికారులు సహకరించి రుణాలు అందజేస్తే కొత్త రైతులు ఈ పంట సాగు చేయడానికి ఎక్కువ సంఖ్యలో ముందుకువస్తారని తెలిపారు. బ్యాంకు అధికారులు రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. పట్టుపరిశ్రమశాఖ అధికారి ఐలయ్య, యూనియన్ బ్యాంక్ లీడ్ జిల్లా మేనేజర్ హరిబాబు, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి నిఖిల్‌రెడ్డి, పట్టు రైతుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య, రైతులు డి.సత్తయ్య, పద్మ,డి.రవి, లక్ష్మీ, బొగ్గుల నరసింహులు, జి.రంగదాసు, డి.రాకేష్ పాల్గొన్నారు.

## కుర్మ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక


నూతన కార్యవర్గ

**కోహెడ, జనవరి 20, ప్రభాతవార్త:** కుర్మ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మల్లన్న దేవస్థానంలో కోహెడ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా చుక్క అశోక్, అధ్యక్షులుగా సూర రాములు, ఉపాధ్యక్షులుగా ఉడిగే దశరథం, ప్రధాన కార్యదర్శిగా చుక్క శంకర్, కోశాధికారిగా చిన్న అశోక్,కార్యదర్శిగా ఒరుగల్ల రాజ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా యాద లస్మవ్వ, శెట్టి యాదగిరి, ఒరుగల్లు ఐలయ్య, పరివేద ముత్తయ్య, ముత్త బాలయ్య, గంట రాజు, ఉడిగే రాజయ్య, బొప్పనపల్లి శంకర్,బొప్పనపల్లి యాదగిరి, చుక్క అశోక్‌లను ఎన్నుకున్నారు.

## బండ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న నేతలు


స్వామి వారిని దర్శించుకుంటున్న డిసిసి అధ్యక్షురాలు,పార్టీ నేతలు

**సిద్దిపేట రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు బండపై వెలిసిన శ్రీస్వయంభూ లక్ష్మీనరసింహస్వామి జాతరలో భాగంగా మంగళవారం డిసిసి అధ్యక్షురాలు తూంకుంట అంక్షరెడ్డి, టిపిసిసి సభ్యులు, బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం, జిల్లా రవాణాశాఖ సభ్యులు, డిసిసి ఓబిసి సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఆలయ నిర్వాహకులు అంక్షరెడ్డితో పాటు దరిపల్లి చంద్రం, డాక్టర్ సూర్యచంద్రవర్మలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారించి స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం


అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త :** శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణం పురస్కరించుకొని సిద్దిపేట వాసవీ క్లబ్స్‌ల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని వైశ్యభవన్‌లో క్లబ్ అధ్యక్షుడు కూర శ్రీనివాస్ పథకావిష్కరణ చేశారు. శ్రీశరభేశ్వర స్వామి దేవాలయంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా, అర్చన నిర్వహించారు. అలాగే వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో వైశ్యభవన్ గోశాలలో గోవులకు ఆహారంగా ఆకుకూరలు, కూరగాయలు అందించారు. ఆయా కార్యక్రమాలలో వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ మంకాల నవీన్‌కుమార్, జిల్లా పిఆర్వో పుల్లూరి శశాంక్, రీజియన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్, జోన్ చైర్మన్ చిగుళ్లపల్లి మంజుల, ప్రధాన కార్యదర్శి నాగమల్ల కిషన్, కోశాధికారి బుక్క అరుణ్, గ్రీటింగ్స్ చైర్మన్ మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకరించాలి : ఎస్ఐ

**హత్నూర జనవరి 20, ప్రభాతవార్త :** ట్రాఫిక్ రూల్స్ పాటించడమే సుఖ ప్రయాణానికి మంచి మార్గం అని హత్నూర ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హత్నూర మండలం నాగూల్ దేవులపల్లి గ్రామంలో ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్టు తెలిస్తే, పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ప్రయాణ సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సూచించారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ నడిగొప్ప చాముండి శిరీష గోపాల్, నాయకులు దూడి పోచయ్య, సారా పోచయ్య, సుధాకర్, శాంతయ్య, చంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మరియు గ్రామస్తులు ఎస్సై శ్రీధర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.

## 24న వేలంపాట : ఈవో

**హుస్నాబాద్ రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :** మండలంలోని పొట్లపల్లి గ్రామంలోగల శ్రీ స్వయంభు రాజేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివ రాత్రి జాతర సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 6వ తేదీన నిర్వహించవలసిన ఆదాయ వ్యయాల సీల్డ్ కం బహిరంగ వేలాన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని ఆ ఆలయ ఈవో కిషన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడిన బహిరంగ వేలం టెండర్లను తిరిగి ఈనెల 24వ తేదీ శనివారం ఉదయం గం 11.30కి నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొని టెండర్లు దక్కించుకోవాలని విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.


పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రిటైర్డ్ ఉద్యోగులు

**చేర్యాల, జనవరి 20, ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన కాటం తేజ సంజీవులు(రిటైర్డ్ ఉద్యోగులిద్దరు) మంగళవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి సీతక్కను హైదరాబాద్‌లో కలిసి మాట్లాడారు. త్వరలో నిర్వహించే మున్సిపల్ ఎన్నికల, ప్రజా సమస్యలపై కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మంత్రి సీతక్కకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలే కాదు మున్సిపల్ పరిధిలోని సమస్యలను సమగ్రంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలిచే విధంగా పార్టీ వ్యూహాలు ఉండాలని అలాగే త్వరలో జనగామ నియోజకవర్గాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సౌరశక్తితో విద్యుత్ స్వయం సమృద్ధి సాధ్యం

**అక్కన్నపేట, జనవరి 20, ప్రభాతవార్త :** మండలంలోని రామవరం గ్రామంలో మంగళవారం సౌరశక్తి వినియోగంపై తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీజీ రెడ్కో) సిద్దిపేటజిల్లా మేనేజర్ లావుడియా రవీందర్ చౌహన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సౌరశక్తి వినియోగం ద్వారా గ్రామాలు విద్యుత్ స్వయం సమృద్ధి సాధించవచ్చని, ప్రధాన మంత్రి సూర్యఘర్ ముస్త్ బిజిలీ యోజన (పీఎంఎస్‌ఎంబీవై) పథకంలో భాగంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రామవరం గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద గ్రామంలోని 370 ఇళ్లకు రెండు కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ యూనిట్ల ఇన్‌స్టాలేషన్, అలాగే 535 వ్యవసాయ మోటర్ పంప్ సెట్లకు సోలార్ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి సర్వే ప్రక్రియను ట్రాన్స్‌కో అధికారులతో కలిసి టీజీ రెడ్కో అధికారులు పర్యవేక్షించారని వివరించారు. ఇళ్లపై రెండు కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ యూనిట్లను ప్రభుత్వం టీజీ రెడ్కో సంస్థ ద్వారా ఉచితంగా ఏర్పాటు చేస్తుందన్నారు. గృహ అవసరాలకు వినియోగించిన తరువాత మిగిలిన విద్యుత్‌ను నెట్ మీటర్ ద్వారా గ్రిడ్‌కు అనుసంధానం చేస్తే వినియోగదారులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. అలాగే 535 వ్యవసాయ పంప్ సెట్లకు సోలార్ యూనిట్లు అమర్చుకుంటే రైతులు అవసరానికి మించిన విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇచ్చి అదనపు ఆదాయం సంపాదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బానోత్ జయరాం, ఎంపీఓ శివ నగేష్, గ్రామ సర్పంచ్ శ్రీశైలం, గ్రామ కార్యదర్శి రాము, విద్యుత్ అధికారులు, వార్డ్ మెంబర్లతో పాటు తదితరులు ఉన్నారు.

## రేబర్తిలో సిఎం కప్ క్రీడలు

**ధూళిమిట్ట(మద్దూరు),జనవరి 20,ప్రభాతవార్త :** మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం కప్ క్రీడలలో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయి క్రీడా పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, ఖోఖో, రన్నింగ్ పోటీలు నిర్వహించడం జగిందని, పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 28 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే మండల స్థాయి క్రీడా పోటీలకు పంపబడును అని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి ఎంపీడీఓ సోమిశెట్టి రామ్మోహన్, మండల విద్యాధికారి వరదరాజు, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ బియ్య రమేష్, ప్రధానోపాధ్యాయులు బాకీ చంద్రబాను, ఉపాధ్యాయుల బృందం,ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయలు, పిఈటి రపత్, వార్డ్ సభ్యులు మహేష్, సోమశేఖర్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, గ్రామ యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

**బెజ్జంకి, జనవరి 20, ప్రభాతవార్త :** ప్రతి వాహనదారుడు ట్రాఫిక్,రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాల నివరణకు సహకరించాలని ఎస్ఐ సౌజన్య అన్నారు. రోడ్డు ప్రమాదాల వలన మరణించే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్న కారణంగా రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలో డిజిపి శివధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్షేమంగా ప్రయాణించండి సురక్షితంగా ఉండండి కార్యక్రమంలో భాగంగా సీపీ సాధనరష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్లర్ వాహనదారులు సీటు బెల్టు విధిగా ధరించాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన వారందరి పేర్లను డ్రా తీసి గెలుపొందిన వారికి హెల్మెట్లు అందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**మెదక్ టౌన్ జనవరి 20, ప్రభాతవార్త :** జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జనవరి 25 మెదక్ పట్టణంలో భారీ ర్యాలీ ఉంటుందన్నారు. 18 సంవత్సరాల నిండిన యువత అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఓటింగ్‌లో చురుకుగా పాల్గొనడం ద్వారా బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఓటరు పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, మెదక్ ఆర్‌డిఓ రమాదేవి, ఎన్నికల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం

### మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ మల్లేశం

**గజ్వేల్ టౌన్, జనవరి 20 (ప్రభాతవార్త):** సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే మాజీ మంత్రి హరీష్‌రావుపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ మల్లేశం అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీంకోర్టు హరీష్‌రావుకు క్లీన్‌చిట్ ఇచ్చినప్పటికీ రాష్ట్రంలో సిట్ ఏర్పాటు చేయడం సిగ్గుచేటని అన్నారు. అక్రమ కేసులను చూసి తెలంగాణ ఉద్యమకారులు భయపడతారని అనుకుంటే అది వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని మరిచి రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. సిఎం రేవంత్‌రెడ్డి సమైక్యవాదుల చేతిలో కీలుబొమ్మగా మారినట్లు ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలపై కేసులు కాంగ్రెస్ దివాళా రాజకీయానికి అద్దం పడుతుండగా, ప్రజలే తగిన బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు.

## పోచమ్మ దేవాలయం వద్ద బోర్ వేయించిన సంతోష్

**గజ్వేల్ టౌన్, జనవరి 20 (ప్రభాతవార్త):** పట్టణంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఎర్రవల్లిలోగల పోచమ్మ దేవాలయంవద్ద నీటి సౌకర్యం కోసం మంగళవారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ తన సొంత ఖర్చులతో బోర్ వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వాసుల కోరిక మేరకు పోచమ్మ దేవాలయం వద్ద బోర్ వేయించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతపై అవగాహన

**గజ్వేల్ టౌన్, జనవరి 20 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో మంగళవారం రోడ్డు భద్రతపై డ్రైవర్లకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏఎంవిఐ నేహా మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అవలంబించడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్‌తో పాటు డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలి

### ఉపకులపతి దండ రాజిరెడ్డి

**ములుగు, జనవరి 20 (ప్రభాతవార్త):** యువత కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదగాలని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి దండ రాజిరెడ్డి పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉద్యాన రంగంలో స్టార్టప్‌లు, హార్టిప్రెన్యూర్షిపను ప్రోత్సహించేందుకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ షామీర్‌పేటలో ఐదు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఐపిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసమూర్తి, ఉద్యాన యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యానరంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ అంకుర సంస్థల స్థాపన దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యానరంగ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని, ఈ రంగం పురోగతికి అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. విద్యార్థులు ఆశావాద దృక్పథంతో, సుస్థిరప్రణాళికతో ముందుకుసాగితే విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగగలరని ఆకాంక్షించారు. యువత మంచి వ్యాపారవేత్తలుగా ఎదిగినప్పుడే రాష్ట్ర, జాతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమై, ప్రపంచంలోనే భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయంకు చెందిన ఎంఎస్‌సి మొదటి సంవత్సరం చదువుతున్న 30 మంది విద్యార్థులు స్టార్టప్‌లు మరియు హార్టిప్రెన్యూర్షిప్‌పై నిర్వహిస్తున్న ఐదు రోజుల సామర్థ్య వృద్ధి శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపులు మానుకోవాలి

### బిఆర్ఎస్ నాయకులు


నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**హుస్నాబాద్ రూరల్, జనవరి 20, ప్రభాతవార్త** ఫోన్ టాపింగ్ కేసులో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుకు సిట్ నోటీసులు జారీచేయడం పట్ల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లోని అంబేద్కర్‌చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లిఖార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్ పాషా పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ విదానాలపై అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తమ పార్టీ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికలకు ముందు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు హరీష్‌రావుకు నోటీసులు జారీచేసి వేధింపులకు గురిచేస్తోందన్నారు. రాష్ట్రంలో మంత్రుల అవినీతి భాగవతాలను బయటపెట్టినందుకే సిట్ విచారణ పేరిట ప్రభుత్వం తమ నాయకులను వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఇలాంటి వేధింపులను మానుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భీలు నాయక్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, వెంకన్నగౌడ్, శ్రీనివాస్, వాల నవీన్‌రావు, చిరంజీవి, విజయ్ భాస్కర్, యాస శ్రీనివాస్, వికాస్‌యాదవ్, జ్యోతి, బొల్లి శ్రీనివాస్, పూదరి రవీందర్‌గౌడ్, థామస్, కందుకూరి సతీష్ సునీత తదితరులు పాల్గొన్నారు.


పూజల హరికృష్ణను పరామర్శించిన మంత్రి వివేక్‌వెంకటస్వామి

## పూజల హరికృష్ణను పరామర్శించిన మంత్రి

**సిద్దిపేట అర్బన్,జనవరి 20, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ సోమవారం స్వల్ప అస్వస్థతకు గురై జిల్లా కేంద్రంలోని లోహిత్‌సాయి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విషయం తెలుసుకున్న కార్మిక, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందించాలని వైద్యులకు సూచిస్తూ హరికృష్ణ త్వరగా కోలువాలని అకాంక్షించారు. ఆయన వెంట పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, మిట్టపల్లి శ్రీనివాస్, సాకి అనంద్, రాజ్‌బహూదూర్‌రెడ్డి, పయ్యావుల ఎల్లం యాదవ్, మీసం మహేందర్‌యాదవ్, ఖలీం, సాంబమూర్తి ఉన్నారు.

## మల్లికార్జున స్వామి దేవస్థానానికి భారీ ఆదాయం

**కొమురవెల్లి, జనవరి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవస్థానంలో నిర్వహించిన పట్నం వారం (మూడు రోజులు) ఆర్జిత సేవా టికెట్ల విక్రయాల ద్వారా భారీగా ఆదాయం వచ్చింది. మూడురోజులలో భక్తులు అధికసంఖ్యలో ఆర్జిత సేవల్లో పాల్గొనగా వాటి ద్వారా దేవస్థానానికి రూ.75,81,241 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల విశేష స్పందనతో పాటు శ్రద్ధాభక్తులతో నిర్వహించిన సేవల వల్ల ఈ ఆదాయం వచ్చిందని భవిష్యత్‌లో ఇలాంటి ఆర్జితసేవలను మరింత సక్రమంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## రైతు ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్‌గా జంగపల్లి ఐలయ్య


మాట్లాడుతున్న జంగపల్లి ఐలయ్య

**హుస్నాబాద్ టౌన్, జనవరి 20, ప్రభాతవార్త :** రైతు ఆత్మ కమిటీ హుస్నాబాద్ డివిజన్ చైర్మన్‌గా జంగపల్లి ఐలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతుల ఆత్మకమిటీ, బిఎమ్‌ఎఫ్‌ఈ డివిజన్ సమావేశాన్ని ఏడీఏ వీణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులు కమిటీ సభ్యులు నూతన చైర్మెన్‌తోపాటు 25 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ నేటి నుండి రెండు సంవత్సరాల వరకు కొనసాగనున్నట్లు వీణారెడ్డి తెలిపారు. ఆత్మ కమిటీలోని సభ్యులు వ్యవసాయంతోపాటు దాని అనుబంధ విభాగాలైన పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, పట్టుపరిశ్రమ, మార్కెటింగ్ శాఖల పథకాలను నేరుగా రైతుల చెంతకు చేర్చేందుకు కృషి చేస్తారన్నారు. నూతన చైర్మెన్‌గా ఎన్నికైన జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎఎస్‌డి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు శ్రేయ, వేల్పుల పూజ, శ్రీనివాస్, చంద్రమౌళితో పాటు తదితరులు ఉన్నారు.

## బిజెపి నేతల సంబరాలు


సీట్లు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

**హుస్నాబాద్ టౌన్, జనవరి 20, ప్రభాతవార్త :** బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ మంగళవారం ఎన్నికైన నేపథ్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌బాబు మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్‌ని ప్రధాని నరేంద్ర మోదీ, అధిష్టానం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభసూచకమన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగార్జున్, వెంకటేష్, రాజేందర్‌చారీ, సాయిరామ్, బుర్ర రాజు, వేణు గోపాల్ రెడ్డి, రవి, అరుణ్ రెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, శారద, తిరుపతి, లక్ష్మణ్, శేఖర్, సాంబరాజు, రాజేష్, స్వామి పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి

### ఎమ్మార్వో సింహాచలం మధుసూదన్, ఎంపీడీవో బానోతు జయరాంనాయక్

**అక్కన్నపేట, జనవరి 20, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం సేవాలాల్ మహారాజ్ తండాలో ఇటీవల గ్రామపంచాయతీ స్థల వివాదానికి సంబంధించి జరిగిన గొడవల నేపథ్యంలో ఎమ్మార్వో సింహాచలం మధుసూదన్, ఎంపీడీవో బానోతు జయరాంనాయక్, ఎస్సై చేతరాజు ప్రశాంత్ గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులతో మాట్లాడుతూ సమస్యలను ఆవేశంతో పరిష్కరించుకోవడం వల్ల కేసులు, ఆర్థికనష్టాలు ఎదురవుతాయని, అలా కాకుండా ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలు తెలియజేస్తే రెండు నుంచి మూడు రోజుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గ్రామపంచాయతీ స్థలం కబ్జా విషయమై ఆర్డీవోతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తండాలో ఉన్న మిగులు భూమిలో ఇప్పటికే శంకుస్థాపన చేసిన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుకోవాలని సూచించారు. వివాదానికి కారణమైన ప్లాట్ విషయంలో సర్వే నిర్వహించి న్యాయమైన పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ జరుపల సునీత రాజు, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా : సర్పంచ్

**ధూళిమిట్ట, జనవరి 20,ప్రభాతవార్త :** మండలంలోని జాలపల్లి గ్రామ పంచాయతీ పాలక మండలి, పాఠశాల పరిచయ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అందులో భాగంగా జాలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ బృందం కలిసి సర్పంచ్ కమలాకర్‌యాదవ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.అనంతరం పాఠశాలలో ఉన్న సమస్యలను గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమలాకర్‌యాదవ్ మాట్లాడుతూ సమస్యలన్నింటిని శక్తిమేర కృషిచేసి పరిష్కరిస్తామని పంచాయతీ పాలకవర్గం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు మండల మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు,అధికారులు

## దైవనామస్మరణ ముక్తిదాయకం
-కరణ్ గజేంద్రభారతి మహారాజ్


పండరిపూర్‌కు కొనసాగుతున్న పాదయాత్ర దృశ్యం

**సిర్గాపూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
భగవన్నామ స్మరణ జీవితానికి ముక్తిదాయకం అని మండల పరిధిలోని అంతర్గాం గజేంద్ర ఆశ్రమ పీఠాధిపతి కరణ్ గజేంద్రభారతి మహారాజ్ అన్నారు. గజేంద్రభారతి మహారాజ్ నేతృత్వంలో మహారాష్ట్రలోని పండరి పూర్‌కు పాదయాత్ర కొనసాగుతున్న విషయం పాఠకులకు విదితమే. పాద యాత్రలో భాగంగా నాల్గవ రోజైన మంగళవారం భక్తుల అల్పాహారానికి విరామసమయం తీసుకోగా, మహారాజ్ భక్తులకు పలుసూచనలు చేశారు.

## వంగ్దాల్‌లో సిమెంట్ కుర్చీల ఏర్పాటు
**సిర్గాపూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని వంగ్దాల్‌లోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామానికి చెందిన బిరాదర్ వినోద్‌కుమార్ సిమెంట్ కుర్చీలను ఏర్పాటుచేశారు. వినోద్‌కుమార్ తనతాత జ్ఞాపకార్థం గ్రామంలో సిమెంట్ కుర్చీలు ఏర్పాటు చేయడంపట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తంచేశారు. గ్రామసర్పంచి బేగరి పాండు వినోద్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## రాష్ట్రంలో రానున్నది డబుల్ ఇంజిన్ సర్కార్
-ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి


ఢిల్లీలో బిజెపి కేంద్ర కార్యలయంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రానున్న శాసనసభ ఎన్నికల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం తథ్యమని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన బిజెపి జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, బిజెపి ఎంపిలతో కలిసి అంజిరెడ్డి పాల్గొన్నారు. బిజెపి హయాంలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ సబ్ కా ప్రయస్ నినాదంతో దేశంలో అన్ని ప్రాంతాల్లో పేదప్రజలకు సంక్షేమఫలాలు అందుతున్నాయన్నారు. రాబో యే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టించబోతోందన్నారు. అంతకుముందు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకం గా కలుసుకుని ఆయన్ని శాలువాతో సత్కరించారు.

## వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ
**సిర్గాపూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచి శ్రీనివాస్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో టిజి వ్యవసాయ కార్మికసంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటూ తనవంతు కృషి చేస్తా మని సర్పంచి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఎస్‌సిసెల్ బాధ్యులు కృష్ణ, యువనాయకులు జైరాజ్, భూతపిల్లి నర్సింహులు, రాజునాయక్, రాములు, ఖలీల్, శివాజి, నారాయణ, కిషోర్, కృష్ణగౌడ్‌లు ఉన్నారు.

## తహసీల్దార్ దశరథ్‌కు ఇంచార్జి కమిషనర్ బాధ్యతలు
**జహీరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:**
జహీరాబాద్ తహసీల్దార్ దశరథ్‌కు జహీరాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ ఇంచార్జి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్‌గా కొనసాగుతున్న సత్య ప్రవీణ్ ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తారీఖు వరకు హైద్రాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారరెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరుగుతున్న మున్సిపల్ కమిషనర్ల ట్రైనింగ్‌కు హాజరవుతుండటంతో దశరత్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు.

## గుమ్మడిదల వార్డు రిజర్వేషన్లపై ఆర్టీఐ అర్జీ
-48 గంటల్లో పూర్తి సమాచారం ఇవ్వాలని డిమాండ్


సమాచార హక్కు చట్టం వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, జనవరి 20, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీలోని 22వార్డులకు కేటాయించిన రిజర్వే షన్లలో తీవ్ర అస్పష్టతలు ఉన్నాయన్న అనుమానాలతో, పూర్తి వివరాలను వెల్లడించాలంటూ సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం మున్సిపల్ కమిషనర్ ప్రజాసమాచార అధికారి ఆర్టిఐ దరఖాస్తు గుమ్మడిదల మున్సి పాలిటీకి చెందిన యువనాయకులు సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గుమ్మడిదల మున్సిపాలిటీలోని మొత్తం 22వార్డులకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, రిజర్వుడు మహిళారిజర్వేషన్లు ఏవిధంగా కేటాయించ బడ్డాయో వార్డులవారీగా పూర్తివివరాలు అందించాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం అమలులోకి తీసుకొచ్చిన రిజర్వేషన్ విధానం న్యాయసమ్మతంగా జరగలేదన్న గట్టి అనుమానాలు ఉన్నాయని, న్యాయస్థానాన్ని ఆశ్రయించా ల్సిన పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు ఈసమాచారం ప్రజా ప్రయోజ నార్థం అవసరమని 48గంటలలోపు పూర్తివివరాలను అందజేయాలని మున్సిపల్ అధికారులను దరఖాస్తుదారులు కోరారు. గుమ్మడిదల మున్సి పాలిటీ వార్డు రిజర్వేషన్లపై ఈ ఆర్‌టిఐ దరఖాస్తు స్థానిక రాజకీయ, సామాజికవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమంలో మున్సిపా లిటీ యువ నాయకులు సాయికుమార్, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

## ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్‌పై శిక్షణ
**పటాన్‌చెరు, జనవరి20, ప్రభాతవార్త:**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో జనవరి 19 నుంచి 23 వరకు ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్‌పై ఐదురోజుల శిక్షణాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో అధ్యాపకు లు, విద్యార్థులు వాస్తవప్రపంచ సెన్సార్ ఇంటర్‌ఫేసింగ్‌ను ఆచరణాత్మ కంగా నేర్చుకుంటున్నారు. బెంగళూరులోని హైటెక్ టెక్నికల్ మేనేజర్ గోపాల్, ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ హరీష్ ఈ శిక్షణ నిర్వహిస్తుండగా, ఈఈసీఈ అధ్యాపకులు, విద్యార్థులు ఇందులో చురుకుగా పాల్గొంటు న్నారు. హైటెక్ డైరెక్టర్ అరుణ్‌కుమార్‌సింగ్, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి పర్యవేక్షణలో, డాక్టర్ పి.వి.రామకృష్ణ ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## బిజెపి మున్సిపల్ ఇంచార్జిగా డాక్టర్ పైడి ఎల్లారెడ్డి
**జహీరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:**
త్వరలో జరగబోయే జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని బిజెపి మున్సిపల్ ఇంచార్జిగా బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డిని నియమిస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరేందర్‌గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. కోహీర్ మున్సిపల్ బిజెపి ఇంచార్జిగా ప్రకాష్‌ను పార్టీ అధి ష్ఠానం నియమించింది.

# బిజెపి బలోపేతానికి సమష్టిగా కృషిచేయాలి

-మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు
-బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం
-జాతరలో పాల్గొన్న ఎంపి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 20, ప్రభాతవార్త:**
బిజెపి పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయా లని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. సోమవారంరాత్రి పటాన్‌చెరు మండలం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోల్‌లో మల్లన్న స్వామి జాతరలో ఎంపి రఘునందన్‌రావు, సంగా రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో బిజెపి నేతలు శివారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిలు ఏర్పాటుచేసిన బిజెపిపార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. అనంతరం ఎంపి రఘునందన్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డిల సమక్షంలో దాదాపు 200మంది యువకులు బిజెపి పార్టీలో చేరారు. యువకులకు బిజెపిజెండా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. తెలం గాణ రాష్ట్రంలో గడిచిన సర్పంచి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు చాలామంది గెలుపొందారని గుర్తు చేశారు. అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్ని కల్లో ప్రతి కార్యకర్త కష్టపడితే మెజార్టీ మున్సిపల్ చైర్మన్లు బిజెపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకా లను చూసి ప్రజలు, యువత, మహిళలు బిజెపి లో చేరడానికి ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రతి ఒక్కరికి చేరేవిధంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంత పెద్ద యువత బిజెపిలో చేరడానికి కృషిచేసిన నాయకులు శివా రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిలను ఈసందర్భంగా ఎంపి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు ప్రత్యేకంగా అభినందిం చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు గదుల ఏర్పాటుతో తీరిన సమస్య
-మాజీ ఎంపిపి అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి


అదనపు గదులను ప్రారంభిస్తున్న మాజీ ఎంపిపి సుభాష్‌రెడ్డి

**చౌటకూరు, జనవరి 20, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని తహసీల్దార్ కార్యాలయంలో అదనపు గదుల ప్రారంభోత్సవంలో ప్రజలు, అధికారులు ఎదుర్కొంటున్న గదుల సమస్య తీరిందని మాజీ ఎంపిపి అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి అన్నారు. తహసీల్దార్ కార్యాలయ భవనంలో కొత్తగా నిర్మించిన అదనపు గదులను మంగళవారం గ్రామసర్పంచి పార్కల రాంరెడ్డి, తహసీల్దార్ నామాల కిష్టయ్య లతో కలిసి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. అదనపు గదుల నిర్మాణానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులను మంజూరుచేశారని సుభాష్‌రెడ్డి గుర్తు చేశారు. అంతకుముందు చౌటకూరులోని 10వవార్డులో బోరు తవ్వకం పను లను ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో డ్రిల్‌చేసిన బోరు బావిలో సింగిల్‌ఫేజ్ మోటారును అమర్చగా బోరును స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్, అనుదీప్, ప్రమోద్‌కుమార్, ఎంపిఓ సువర్ణ, జిపిఓల సంఘం జిల్లా అధ్యక్షులు నాయికోటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్, కాంగ్రెస్‌నాయకులు వెండికోలు రాములు, రామాగౌడ్, వర్కల రమేష్, ప్రభాకర్‌రెడ్డి, మొగులయ్య, మల్లికార్జున్‌గౌడ్, చెన్నయ్య, వార్డుసభ్యులు గోరేమియా, డప్పు అశోక్, చక్రపాని పాల్గొన్నారు.

## బొమ్మారెడ్డిగూడెంకు బస్సు సౌకర్యం కల్పించండి
-డిపో మేనేజర్ ఉపేందర్‌కు సర్పంచ్ వినతి


డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందచేస్తున్న సర్పంచి జైపాల్‌నాయక్

**చౌటకూరు, జనవరి 20, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని బొమ్మారెడ్డిగూడెంకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచి, గిరిజనసంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ఆర్టీసి డిపో మేనేజర్ ఉపేందర్‌కు జైపాల్‌నాయక్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచి జైపాల్‌నాయక్ మాట్లాడుతూ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని జైపాల్‌నాయక్ సూచించారు.

## జిపిఓల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ
**చౌటకూరు, జనవరి 20, ప్రభాతవార్త:**
గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం మండలకేంద్రమైన చౌట కూరులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపిపి మాజీ అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిపిఓల సంఘం మండల అధ్య క్షులు సమీర్, ప్రధాన కార్యదర్శి మనిషా, ప్రవీణ్‌కుమార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు
-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, జనవరి 20, ప్రభాతవార్త:**
మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారంరాత్రి పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని హజ్రత్ మురాద్ అలీషా దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేకప్రార్థనలు నిర్వహిం చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు లియాకత్ అలీ, మొయిన్, మైనార్టీలు పాల్గొన్నారు.

## గుమ్మడిదల మున్సిపాలిటీలో రెబల్ బెడద..?
### అధిష్ఠానాలకు తలనొప్పిగా మారుతున్న ఆశావహుల పోటీ
**గుమ్మడిదల, జనవరి 20, ప్రభాతవార్త:**
నూతనంగా ఏర్పాటైన గుమ్మడిదల మున్సిపాలిటీలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల కౌన్సిలర్ ఆశావహుల మధ్య తీవ్రపోటీ నెలకొంది. రిజర్వేషన్ విధానం కారణంగా టికెట్ దక్కే అవకాశాలు తగ్గిపోయాయని భావిస్తున్న కొంతమంది నాయకులు నిరుత్సాహానికి లోనైనప్పటికీ, నేనుంటా.. నేనుంటా.. అంటూ పోటీకి దిగుతుండటం పార్టీల అధిష్ఠానాలకు తలనొప్పిగా మారుతోంది. రిజర్వేషన్ పరంగా అవకాశం దక్కవని తెలిసినా, స్థానికంగా బలమైన పట్టున్నదని, కార్యకర్తల మద్దతు తమదేనని భావిస్తున్న పలువురు నాయకులు పార్టీనిర్ణయాలకు అతీతంగా రెబల్‌వైఖరితో ముందుకు సాగుతు న్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయావార్డుల్లో కార్యకర్తలను, ఓటర్ల ను రోజువారీగా కలుస్తూ, మచ్చిక చేసుకుంటూ, ఎప్పటికప్పుడు సమావేశాలు గ్రూప్‌రాజకీయాలు ఏర్పాటుచేస్తూ, రాజకీయచక్రంలో చురుగ్గా కదులుతున్నా రు. ఇప్పుడే ఈస్థాయిలో పోటాపోటీ నెలకొని ఉంటే, బి-ఫామ్‌లు ఖరారైన తర్వాత రెబల్ అభ్యర్థుల బెడద తప్పదేమోనన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితి కొనసాగితే పార్టీ అభ్యర్థులకు నష్టం వాటిల్లే అవకాశముందని, అధిష్ఠానాలు సమయోచితంగా జోక్యం చేసుకుని సమన్వయం పాటించాల్సిన అవసరం ఉందని పలువురు కార్యకర్తలు అభి ప్రాయపడుతున్నారు. మొత్తంగా గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలు పార్టీల మధ్య పోటీతోపాటు పార్టీల్లో అంతర్గత పోరుతో మరింత ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. మరికొద్దిరోజుల్లో నాయకుల్లో ఉన్న భేదాభిప్రాయాలు తొలుగుతాయో, బలపడి ఇంకా బలంగా తయారవుతాయో వేచి చూడాల్సిందే అని అభిప్రాయపడుతున్నారు.

## నేడు రైతులకు పిచికారి యంత్రాల పంపిణీ
-మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ
**న్యాల్‌కల్, జనవరి 20, ప్రభాతవార్త:**
ఈ నెల 21వ తారీఖున మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని రైతువేదికలో రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సబ్సిడీపై పిచికారి చేసే యంత్రాలను పంపిణీచేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ పేర్కొన్నారు. వ్యవసాయ పరికరాలు (స్ప్రేయర్లు, రోటవేటర్లు, అల్టిమేటర్లు తదితర) అవసరమున్న రైతులు ఏఈఓ లను సంప్రతించాలని సూచించారు. ఉదయం 10గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని, రైతులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభినాష్‌వర్మ సూచించారు.

# కంప్యూటర్ కాంటాలు ఏర్పాటు చేయాలి

-డీలర్లకు గౌరవ వేతనం చెల్లించాలి
-డీలర్ల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నాయికోటి రాజు


డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాయికోటి రాజు

**చౌటకూరు, జనవరి 20, ప్రభాతవార్త:**
ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్లలో ఎలక్ట్రానిక్ ప్రింటెడ్ కాంటాలను ఏర్పాటు చేయాలని రేషన్ డీలర్ల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నాయికోటి రాజు ప్రభుత్వానికి సూచించారు. మండల పరిధి లోని సుల్తాన్‌పూర్‌లో మంగళవారం మండలస్థాయి రేషన్‌డీలర్ల నూతన కార్యవర్గ సహావేశానికి ముఖ్య అతిథిగా హాజరై డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి డీలర్లకు సరఫరా చేస్తున్న బియ్యం తక్కువగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తమకు అందిన బియ్యం ప్రజలకు పంపిణీ చేస్తున్నామని, మిగిలిపోయిన బియ్యాన్ని మరోనెలలో అందచేస్తూ వస్తున్నామని పేర్కొ న్నారు. డీలర్లకు ప్రభుత్వం కంప్యూటర్ కాంటా లను ఇచ్చిందని, ఎంఎల్ఎస్ పాయింట్‌ల నుంచి బియ్యం తక్కువగా వస్తుండటంతో తమ కుటుంబ సభ్యులు, తెలిసినవారి కార్డుల బియ్యాన్ని సరి పెట్టుకుంటుండటంతో డీలర్లు ఇబ్బందులకు, సమ స్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. సమస్య పరిష్కారానికి పాలకులు, అధికారులు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కమిషన్ విభజన జరిగాక కేంద్ర ప్రభుత్వం కమిషన్ మూడునెలలు పెండింగ్ లో ఉందన్నారు. అన్నిరాష్ట్రాల్లో 10వతారీఖునుంచి 20వ తేదీవరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారని, తెలంగాణలో మాత్రం కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని ఇతర సరుకులు అందచేయడంలేదని, ఫలితంగా తక్కువ కమిషన్‌కే పనిచేయాల్సి వస్తోందని విచారం వ్యక్తంచేశారు. 9 నిత్యావసరర సరుకులు పంపిణీచేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా మెనిఫెస్టోలో పెట్టినా నేటివరకు సరుకులు అందచేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తంచేశారు. డీలర్లకు గౌరవవేతనం, కమిషన్ పెంపు ఎలక్ట్రానిక్ ప్రింటెడ్ కాంటాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేయాలని, ఇతరరాష్ట్రాల మాదిరిగా కార్డుకు 5 నుంచి 10 కిలోల గోధుమలు అందచేయాలని విజ్ఞప్తిచేశారు. ప్రతి కార్డుకు 5 కిలోల గోధుమలు అందచేయాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో సివిల్ సప్లయ్‌శాఖ ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి తెచ్చినట్లు గుర్తుచేశారు. మృతిచెందిన డీలర్లకు 50వేల రూపాయల చెల్లింపు, డీలర్లకు ఇన్సూరెన్స్ సౌక ర్యం కల్పించాలని రాజు డిమాండ్‌చేశారు. కార్య క్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పరి దేవదాస్, సుభాష్, ఉపాధ్య క్షులు భాస్కర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు విఠల్, రాములు, ప్రసాద్, శంకర్, పుష్పమ్మ, కోశాధికారి ప్యాట రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి
-మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్
**సిర్గాపూర్, జనవరి 20, ప్రభాతవార్త:**
పాఠశాలలో విద్యను అందుకుని ఉన్నతస్థానాల్లో స్థిరపడిన పాత విద్యార్థినులను ఆదర్శంగాతీసుకుని క్రమశిక్షణతో విద్యను అందుకుంటూ ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ సూచించారు. మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటరాక్షన్ ఆఫ్ గర్ల్స్ విల్ రోల్ మోడల్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి బాలికలకు అవగాహన కల్పించారు. ఉన్నత స్థాయిలో స్థిరపడిన పాఠశాల పూర్వవిద్యార్థినులకు ఎంఈఓ పరిచయం చేశారు. బాలికలు క్రమశిక్షణతో ఇష్టపడి చదువుతూ ఉన్నతహోదాకు ఎదగాలని ఎంఈఓ సూచించారు.

## బిడేకన్నెలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభం


బిడేకన్నెలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంబిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, జనవరి 20, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని బిడేకన్నె గ్రామంలో పూర్వ ప్రాథమిక తరగతులను మండలవిద్యాధికారి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. కార్య క్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోరక్‌నాథ్, గ్రామసర్పంచి రవీందర్, ఉపసర్పంచి మధుకర్, మాజీ మండల అధ్యక్షులు దేవదాసు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు మౌనిక, గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది, బాల్‌శెట్టి, శ్రీదేవి, స్వరూపరాణి, నబియా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం


రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రవిగౌడ్

**కల్హేర్, జనవరి 20, ప్రభాతవార్త:**
రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేస్తే రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం ఉండదని ఎస్ఐ రవిగౌడ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని జాతీయ రహదారి 161వ పైగల బబాచేపల్లి నుంచి మాసన్పల్లి వరకు అధికంగా రోడ్డుప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి సదరు ప్రాంతాల్లో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

## శ్రీసాయినగర్ కాలనీలో బస్తీ దర్శన్


శ్రీసాయినగర్ కాలనీలో బస్తీదర్శన్‌లో కార్పొరేటర్, అధికారులు

**రామచంద్రాపురం, జనవరి 20, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీలో మంగళ వారం నిర్వహించిన బస్తీదర్శన్‌లో కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ ఏఈ శివకుమార్, జలమండలి మేనేజర్ లోకేష్, కేశవులు పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ అధ్యక్షులు వీరశెట్టి, కార్యవర్గసభ్యులు కాలనీలో నెలకొన్న సమస్యలను లిఖిత పూర్వకంగా కార్పొరేటర్‌కు అందచేశారు. కార్యక్రమంలో శంకర్‌యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, బ్రహ్మంరాజు, నాగేశ్వర్‌రావు, కృష్ణరెడ్డి, ప్రకాస్, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రేరణతో అద్భుత డిజైన్లు
-ఐఐటీ హైదరాబాదు అధ్యాపకుడు డాక్టర్ ప్రభాత్‌కుమార్


జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రకృతి, భౌతికశాస్త్రం నుంచి ప్రేరణ పొందిన ఆప్టిమైజేషన్ సూత్రాలు తక్కువఖర్చుతో కూడుకున్న, సమర్థవంతమైన నిర్మాణ డిజైన్లకు దారి తీస్తాయని ఐఐటీ హైదరాబాదులోని మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాత్‌కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో టోపాలజీ ఆప్టిమైజేషన్: సిద్ధాంత, ఆచరణ అనే అంశంపై మంగళ వారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.

## ఘనంగా అజిత్ దోవల్ జన్మదిన వేడుకలు


అజిత్ దోవల్ జన్మదిన వేడుకల దృశ్యం

**నాగల్‌గిద్ద, జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రముఖ సామాజిక సేవాకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డిజిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ ఆధ్వ ర్యంలో మంగళవారం జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ 81వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో గోందే గావ్ మాజీసర్పంచి శాంతయ్యస్వామి, సంతోష్, రాజుగౌడ్, బోయిని శ్రీనావాస్, అశోక్‌రెడ్డి, విఠల్, మహేష్, రవియాదవ్, దిలీప్, శ్రీని వాస్, పండరిరెడ్డి, వివేకానందస్వామి తదితరులు పాల్గొన్నారు.